క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం పట్టణ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గునిగంటి మల్లేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా తండ వెంకటేశ్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా మక్తాల పోషయ్యగౌడ్, డైరెక్టర్లుగా మక్తాల వెంకటేశ్, కొండ యాదయ్య, తంతరపల్లి వెంకటేశ్, కట్కూరి సత్యనారాయణ, బైరు పెంటమ్మ, తంతరపల్లి లతను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను పలువురు నాయకులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాదగిరి, యాదయ్య, నర్సింహ, రమేశ్, బాలరాజు, మహేశ్, పాండు, బస్వయ్య, గిరి, చెర్కు బాలయ్య, యాదయ్య పాల్గొన్నారు.

వాటర్‌క్యాన్ల పంపిణీ

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో సోమవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, రామిడి జంగా రెడ్డి, వెంకటేష్, మల్లారెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, ఇప్పలపల్లి స్వామి, యాదగిరి, బాల్ రెడ్డి, బాబుఖాన్, ఎంఎన్‌ఆర్, శానూర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి


నియామక పత్రాలను అందజేస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దామెర గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించి నియామకపత్రాలు అందజేశారు. ఉపాధ్యక్షుడిగా జీంద్రు అంజిరెడ్డి, చిలుకరాజు లక్ష్మయ్య, పాలడుగు వెంకటేశం, గజం సత్యనారాయణ, కడగంచి వెంకటేశం, ప్రధానకార్యదర్శులుగా బత్తుల శ్రీహరి, కేతరాజు అచ్చయ్య పాండునాయక్, కోశాధికారిగా బిట్టు సత్యనారాయణతో పాటు పలువురు సభ్యులను, ఎన్నుకున్నారు. సమావేశంలో మందుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, బోయ దేవేందర్, రాచమల్ల యాదయ్య, భార్గవ్, శ్రీనివాస్, యాదయ్య, దయాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని ఎస్‌సీఎల్ డోర్ల తయారీ పరిశ్రమలో మృతిచెందిన బిహార్ రాష్ట్రానికి చెందిన నరేష్‌మండల్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సహచర కార్మికులు సోమవారం పరిశ్రమ ప్రధాన గేటు ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. కుటుంబానికి ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు.

ఇళ్లలోకి దుమ్ము రాకుండా చూడాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బస్వలింగేశ్వర కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు తూర్పార పడుతుండడంతో దుమ్మంతా ఇళ్లలోకి వచ్చి ఇబ్బందులు పడుతున్నామని దుమ్ము రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పలువురు కాలనీవాసులు తహసీల్దార్ వీరాభాయి, ఎంపీడీఓ బాలశంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మికి వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పురుషోత్తం, సత్యనారాయణ, ఏలేందర్, సాంబరాజు, నరేశ్, నరేందర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. మండలంలోని రామాజీపేట గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో సోమవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అవేవిధంగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం కనులపండువగా నిర్వహించారు. మహిళలు జలబిందెలతో బొడ్రాయికి అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో రామ్‌మోహన్‌శర్మ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ సిద్దారెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, దక్షణామూర్తి, బొందయ్య, మల్లేశం, అయిలయ్య, బాలయ్య, చంద్రరెడ్డి, రామ్‌రెడ్డి, విష్ణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

బైపాస్ రోడ్డు కష్టాలు !

- తుర్కపల్లి – యాదగిరిగుట్టకు నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం
- పిట్టలగూడెం వద్ద అండర్ పాస్ నిర్మించని ప్రభుత్వం
- రోడ్డు దాటాలంటే అవస్థలు పడుతున్న గ్రామస్తులు


ప్రమాదకరంగా బైపాస్ రోడ్డును దాటుతున్న పిట్టలగూడెం గ్రామస్తులు

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట మండలం మల్లాపురం మధిర గ్రామమైన పిట్టలగూడెంకు బైపాస్ రోడ్డు కష్టాలు వెంటాడుతున్నాయి. ఇటీవల తుర్కపల్లి – యాదగిరి గుట్టకు నాలుగు లేన్ల రోడ్డు నిర్మించారు. కాగా మల్లాపురం ఊరి అవతలి నుంచి బైపాస్ రోడ్డు వేశారు. అయితే పిట్టలగూడెం గ్రామం మల్లాపురం గ్రామానికి మధ్యలో బైపాస్ రోడ్డు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పిట్టలగూడెం వాసులు ఏ చిన్న అవసరమున్నా మల్లాపురానికి వెళ్లక తప్పదు. అక్కడ అండర్ పాస్ నిర్మించకపోవడంతో బైపాస్ రోడ్డు దాటాల్సి వస్తోంది. వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటం, వచ్చే వాహనాల స్పీడుగా వస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

ప్రతీ అవసరానికి రోడ్డు దాటాల్సిందే..

మల్లాపురం మధిర గ్రామమైన పిట్టలగూడెంలో 35ఇళ్లు ఉండగా, 150మంది జనాభా నివాసం ఉంటున్నారు. ఈ గ్రామస్తులు నిత్యావసరాలకు, దవాఖాన, రేషన్ షాప్, అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు, వృద్ధులు పెన్షన్ కోసం, ఏ చిన్న అవసరం ఉన్నా బైపాస్ రోడ్డు దాటి, మల్లాపురం గ్రామానికి 2 కిలోమీటర్లు వెళ్లాల్సిందే. బైపాస్ రోడ్డు దాటంటే వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల గ్రామానికి వచ్చే పాల వ్యాన్‌ను టిప్పర్ ఢీకొట్టింది. ఇలా నిత్యం ఎదో ఒక ఘటన జరుగుతుంది. అలాగే ఆ రోడ్డు పక్కన ఒక గ్రామ ఉందని కనీసం సూచిక బోర్డులను కూడా ఆర్‌అండ్‌బీ అధికారులు కానీ, కాంట్రాక్టర్‌లు ఏర్పాటు చేయలేదు. హైదరాబాద్ కీసర నుంచి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రానికి వచ్చే ప్రధాన రహదారి కావడంతో వాహనాలు అతివేగంతో వస్తూ ఉంటాయి. ఈ వాహనాల రద్దీతో రోడ్డును దాటలేక పిట్టలగూడెం గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైన ఆప్రాంతం వద్ద అండర్ పాస్ బ్రిడ్జీ నిర్మించాలని ఆ గ్రామస్తులు వేడుకుంటున్నారు.

అండర్ పాస్ ఏర్పాటు చేయాలి



తుర్కపల్లి నుంచి యాదగిరిగుట్టకు నాలుగు లేన్ల బైపాస్ రోడ్డును వేస్తున్నారు. మా గ్రామం మీదుగా ఈ రోడ్డు వెళ్తుంది. మా గ్రామం దగ్గర అండర్ పాస్ ఏర్పాటు చేయాలి. లేదంటే చాలా ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. గ్రామంలోని విద్యార్థులు, అంగన్‌వాడీ పిల్లలతో పాటుగా, ప్రతీ చిన్న పనికి మల్లాపురం గ్రామానికి వెళ్లాలంటే ఈ రోడ్డు దాటాల్సిందే. అధికారులు స్పందించి అండర్‌పాస్ బ్రిడ్జీ ఏర్పాటు చేయాలి.

– గుజరాతి రాము, పిట్టల గూడెం

భయం భయంగా వెళ్తున్నాం



మాకు రోజూ మల్లాపురం గ్రామానికి వెళ్లకుంటే గడవదు. ఆ గ్రామానికి వెళ్లాలంటే బైపాస్ రోడ్డు దాటాలిసిందే. అధికారులు కనీసం మా గ్రామం ఉందని కూడా మరిచిపోయి, రోడ్డును వేసుకుంటూ వెళ్లారు. ఆ రోడ్డు దాటేప్పుడు భయంగా ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నాం.కనీసం లైటింగ్స్, సూచిక బోర్డులు కూడా పెట్టలేదు. ప్రమాదాలు జరగకముందే అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– గుజరాతి శంకర్ నాయక్, పిట్టల గూడెం

గొర్రెలకు బదులు.. నగదు బదిలీ చేయాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గొర్రెల, మేకల పెంపకందారులు

భువనగిరిటౌన్ : గొల్ల కురుమలకు ప్రభుత్వం అందజేస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీ బదులుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దయ్యాల నర్సింహ, మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట జీఎంపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత గొర్రెల కోసం 15392 మంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని అన్నారు. మొదటి విడతలో అనేక అవకతవకలు జరిగాయని ఫలితంగా గొల్ల కురుమలు ఆర్థికంగా నష్టపోయారన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ధర్నాకు ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్లు కల్లూరు మల్లేశం, బండారు నర్సింహ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీశైలం, సత్యనారాయణ, శ్రీశైలం, శ్రీనివాస్, శ్రీనివాస్, జంగయ్య, బాలకృష్ణ, బీరప్ప, మల్లేష్, చిరంజీవులు, యాదయ్య, రాజలింగం, బాలయ్య, జహంగీర్, అయిలయ్య పాల్గొన్నారు.

చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి


ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా, కౌన్సిలర్లు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ అన్నారు. పట్టణంలో సోమవారం రెడ్యూస్, రీయూస్, రీసైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్) సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఉన్న పనికిరాని వస్తువులను ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌లో వేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కౌన్సిలర్లు బూడిద సురేందర్, మల్లేష్, అనిల్, మేనేజర్ నరేష్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ ఇస్తారి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : చిరుమర్తి


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలో రూ. 70లక్షల డీఎంఎఫ్ నిధులతో, ఎన్నారంలో సీడీఎఫ్ నిధులతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ మెట్టు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, ఏనుగు పుష్ప, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క మాధవరెడ్డి, ఉపసర్పంచ్ పొడిచేటి కిషన్, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పోతరాజు సాయి, నాయకులు పున్న జగన్మోహన్, నీల దయాకర్, రామిని రమేష్, బందెల రాములు, జాడ సంతోష్, వార్డుసభ్యులు బడుగు రఘు, జహేరాబేగం, లవనం రాధిక, బొడ్డు అల్లయ్య, ఆముద లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మండలంలోని బాచుప్పల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొక్క క్రిష్ణవేణిపురుషోత్తంరెడ్డి, ఎంపీటీసీ దోమల సతీష్, ఉపసర్పంచ్ బొబ్బల శిల్పనగేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరినవారిలో మత్స్యగిరి, కుమార్, లింగస్వామి, చంద్రుడు, మల్లయ్య, నవీన్, సురేష్ తదితరులు ఉన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

రామన్నపేట : ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించు కోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం ఎన్నారం గ్రామంలో జరుగుతున్న శ్రీ గంగదేవమ్మ పండుగలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ మెట్టు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు ఏనుగు పుష్పావెంకట్‌రెడ్డి, గాదె పారిజాత, మాధవరెడ్డి, ఉపసర్పంచ్ పల్సం భిక్షం, శంకర్, కొండూరు శంకర్, ఉమారమేష్, ఉపేందర్, కక్కిరేణి లక్ష్మణ్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలి

చౌటుప్పల్ : తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని సీనియర్ సిటిజన్, తల్లిదండ్రుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ కంచర్ల వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. తన పోషణ విషయంలో ఇటీవల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించిన వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన మాదాసు తేరోజమ్మ కేసును సోమవారం విచారించారు. ఇరుపక్షాలను వాదనలు విని కౌన్సిలింగ్‌లో ఇరుపక్షాలను రాజీకి కుదిర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కష్టపెట్టొద్దన్నారు. తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనన్నారు. తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ట్రిబ్యునల్ సభ్యుడు ముత్యాల సత్తిరెడ్డి, సెక్షన్ అధికారి సురేంద్రశర్మ పాల్గొన్నారు.

ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి


భువనగిరి : భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ నిర్మల

భువనగిరి : భువనగిరి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం శ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ నరాల నిర్మల పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రంలో జెడ్పీటీసీ బీరుమల్లయ్య, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం భాగ్య రెడ్డి వర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, మల్లయ్య, డీఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం భాగ్య రెడ్డి వర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి. రమేష్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



తుర్కపల్లి : ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌ఐ, ఏఓ

మోత్కూరు : నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఏఓ కె.స్వప్న హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో వారు తనిఖీలు నిర్వహించారు. నకిలీ విత్తనాలను అమ్మి రైతులను మోసం చేసే వ్యాపారులు, దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రశీదులు పొందాలని సూచించారు.

తుర్కపల్లి: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ దుర్గేశ్వరీ అన్నారు. సోమవారం వ్యవసాయశాఖ, పోలీసు శాఖ సంయుక్తంగా మండల కేంద్రంలోని ఎరువలు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్, వ్యవసాయశాఖ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసిన పోలీసులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలోని బిక్కేరు వాగుపై చెక్‌డ్యాం నిర్మించాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులుగా రైతు కొప్పుల శ్రీధర్‌రెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను ఆదివారం అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు. రామన్నపేట సీఐ మోతీరామ్ ఆధ్వర్యంలో మోత్కూరు, అడ్డగూడూరు ఎస్‌ఐలు ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్‌లను ఆమరణ దీక్ష చేస్తున్న కొప్పుల శ్రీధర్‌రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి యాదయ్య, అంబటి విజయ్‌కుమార్, అంబటి సోమయ్యలను రాత్రికి రాత్రి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి శ్రీధర్‌రెడ్డికి, మిగతా వారికి సెలిన్ బాటిల్ ఎక్కించి అనంతరం మోత్కూరుకు తీసుకువచ్చి వారిని సోమవారం తెల్లవారు జామున విడిచిపెట్టారు.

యుగేంధర్‌పై దాడిని ఖండిస్తూ రాస్తారోకో


మోత్కూరు : రాస్తారోకో చేస్తున్న నాయకులు

మోత్కూరు : న్యాయవాది పర్రెపాటి యుగేంధర్‌పై దాడిని ఖండిస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా వివిధ పార్టీల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దాడి చేసిన అధికార పార్టీ కార్యకర్తలను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని హింసా రాజకీయాలకు మారుపేరుగా మారుస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, రాచకొండ బాలరాజు గౌడ్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జున్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పోచం సోమయ్య, మరాటి అంజయ్య, బీఎస్పీ నాయకులు ఎర్రబెల్లి నర్సయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు సూదగాని పాండు, పట్టణ అధ్యక్షుడు దామరోజు సత్యనారాయణచారి, ఎం.డీ.గాలిబ్, సీపీఐ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేషం, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చాపల అంజయ్య, వంగరి రాములు, అంజయ్య, లక్ష్మీనర్సయ్య, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

చౌటుప్పల్ : న్యాయవాది యుగేంధర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నర్సింహా రెడ్డి , జనరల్ సెక్రటరీ పరమేష్, భిక్షమయ్య, స్వాతి, శ్రీకాంత్, జంగయ్య, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం


భువనగిరిటౌన్ : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : మాదిగలను దూషించిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భట్టు రామచంద్రయ్య, నల్ల చంద్రస్వామి, రామకృష్ణ, ఇటుకల దేవేందర్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను సస్పెండ్ చేయాలి

యాదగిరిగుట్ట: తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌ను బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలీట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్‌మాదిగ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తుంగతుర్తిలో జరిగిన దళిత బంధు పథకం సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులను అసభ్య పదజాలంతో దూషించారన్నారు. ఒక ఎమ్మెల్యే హోదాలో ఉండి ఆయన చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బూడిద జానీ, సీనియర్ నాయకుడు మాటూరి నవీన్, మండల అధ్యక్షులు సుంచు ప్రేమ్, నర్సింగ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ క్షమాపణలు చెప్పాలి

చౌటుప్పల్ : ఎమ్మార్పీఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లింగస్వామి, పవన్, గణేష్, జోసెఫ్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా


ధర్నాలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు

భువనగిరిటౌన్ : కేజీబీవీ, యుఆర్‌ఎస్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మిరియాల దామోదర్, ముక్కెర్ల యాదయ్యలు మాట్లాడుతూ కేజీబీవీ, యూఆర్‌ఎస్ ఉపాధ్యాయుల సర్వీసులు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ రాష్ట్ర కమిటీ కన్వీనర్ లక్ష్మి, వెంకటాచారి, మల్లేశం, రవికుమార్, గోపాలకృష్ణ, ఉప్పలయ్య, నరేష్ , కవిత సుజాత, క్రాంతి, రమేష్ ,యాకయ్య, సునీత, శ్యామల జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కంటివెలుగు శిబిరం ప్రారంభం

తుర్కపల్లి : మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీవాణివెంకటేశ్, ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, వైద్యాధికారి సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ ఈఓకు సన్మానం

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీ ఆంథోళ్ మైసమ్మ దేవాలయ ఇన్‌చార్జ్ కార్యనిర్వాహణ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.మోహన్‌బాబును సోమవారం దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సిద్దిపేట శేఖర్‌రెడ్డి, మల్కాజిగిరి బాబు, ప్రతాప్‌రెడ్డి, శంకరయ్య, రమేష్, నవీన్‌కుమార్, ఈదయ్య, పోన్నయ్య, శ్రీధర్, మహేందర్, రాజీవ్ ఉన్నారు.

క్రికెట్ మైదానం ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని పాలక ఎస్టేట్ వెంచర్, డీటీసీసీ లేవుట్ వెంచర్‌లో క్రికెట్ మైదానం చేయాలని కోరుతూ సోమవారం మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రదీప్, దాసరి మధు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని గొల్లేపెల్లి గ్రామానికి చెందిన ఎర్ర పాపమ్మకు రూ. 20 వేలు, గంగదేవి రూ.నరేందర్‌కు రూ. 10 వేల, ఇటీవల మృతి చెందిన మంటి పెంటయ్య కుటుంబానికి రూ. 5వేల చొప్పున ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో సోమవారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు బాధితులకు ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి , నర్సింహ, భిక్షమయ్య, యాదయ్య, జలంధర్ రెడ్డి , వెంకట్ రెడ్డి , మల్లేష్ , సుధాకర్ , అంజయ్య పాల్గొన్నారు.

కిష్టయ్యను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించాలని వినతి

చౌటుప్పల్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండల పరిధిలోని తూప్రాన్‌పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అల్మాసిపేట కిష్టయ్యను నియమించాలని కోరుతూ పలువురు బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేష్, కొరగోని లింగస్వామి, మల్కాపురం ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, సర్పంచ్ యాదగిరి, యాదయ్య, నర్సింహ, శంకరయ్య, సురేష్, పరమేష్, మాధవరెడ్డి, లింగస్వామి, కృష్ణ ఉన్నారు.

'ఉపాధి' పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సంస్థాన్ నారాయణపురం: ఉపాధి హమీ పథకంలో పనిచేసిన కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహయ కార్యదర్శి శ్రీనివాసాచారి డిమాండ్ చేశారు. మండలంలోని వావిళ్లపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హమీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకాయల నర్సింహ, అంజయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల పండుగలు ప్రారంభం


రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ మారెమ్మతల్లి, శ్రీ ఎల్లమ్మ, కోటమైసమ్మ పండుగలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గ్రామ దేవతల ఆలయాలను తోరణాలతో అలంకరించి బోనాలను సమర్పించారు. వేడుకల్లో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మనర్సింహ, ఉత్సవకమిటీ చైర్మెన్ ఎడ్ల నరేందర్‌రెడ్డి, నకిరేకంటి రవిందర్, ఎడ్ల సురేందర్‌రెడ్డి, కర్రె రమేష్, పాశం సతీష్‌రెడ్డి, ఈసం ప్రభాకర్‌రెడ్డి, కాట్రేగు సంజీవ, నాగరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం తగదు

మోత్కూరు : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాంపాక నాగయ్య, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యుడు దాసరి తిరుమలేష్, జిల్లా యువజన నాయకుడు కూరెళ్ల పరమేష్, మున్సిపల్ అధికార ప్రతినిధి మెంట నగేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అడ్వకేట్ అని చెప్పి బెదిరింపులకు పాల్పడుతుండడంతో పలు పోలీస్ స్టేషన్‌లలో ఆయనపై కేసులు నమోదయ్యాయని అన్నారు. వారి వెంట బీఆర్‌ఎస్ నాయకులు శ్రీను, అంజయ్య, రమేష్, సైదులు, సాయికుమార్, నవీన్‌కుమార్, మహేష్, శ్రీశైలం ఉన్నారు.

అడ్డగూడూరు : అడ్వకేట్ అని చెప్పుకుంటూ సమాజంలో అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తి యుగేంధర్ అని మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పర్రెపాటి యుగేంధర్ డబ్బులను ఎరగా చూపితే ఎంతటి మోసానికైన వెనకాడబోడన్నారు. ఈ కార్యక్రమంలో గూడెపు పరమేష్, అరవింద్, బాబు మహాజన్, నరేందర్, ప్రదీప్, బాబు, వెంకటేశ్వ, సైదులు పాల్గొన్నారు.

పౌరులందరికీ రాజ్యాంగ గ్రంథాన్ని అందజేయాలి


వినతిపత్రం అందజేస్తున్న డీఎస్పీ నాయకులు

వలిగొండ : భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతీ పౌరుడికి ఉచితంగా అందజేయాలి కోరుతూ డీఎస్పీ మండల అధ్యక్షుడు రాకేష్ మహారాజ్ అన్నారు. సోమవారం డీఎస్పీ ఆధ్వర్యంలో తహసీల్దార్ గణేష్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో నల్ల నరేందర్ మహారాజ్ , గోపాల్, నర్సింగ్ మహారాజ్ ,శ్రీకాంత్ , ప్రవీణ్ ,స్వామి,పరశురాం ,రవి,నందికేశ్వర్ ,మురళి ,అరుణ్ ,నరేష్ ,వెంకటేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ పల్లవిరెడ్డికి అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏర్పుల గాలయ్య, లింగస్వామి, సంజయ్, శ్రీను, సాయికుమార్, సందీప్, సురేష్, జలందర్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకుంటాం'

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలో గల లేఅవుట్స్‌లలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకుంటామని మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో లేఅవుట్‌లపై మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 48 వెంచర్లు ఏర్పాటు చేయగా, ప్రస్తుతానికి 18 వాటికి మాత్రమే డాక్యుమెంట్స్ కాపీలు అందుబాటులో ఉన్నాయన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు మంజుల వేణురెడ్డి, కొంగరి కృష్ణ, జ్యోతిరంగారెడ్డి, చక్రపాణి, రవి, మధు, మల్లారెడ్డి, విష్ణు భానుమతి, దేవరాయ కుమార్, నర్సింహ, నుస్రత్ షరీఫ్, సయ్యద్ అజ్జు, మేనేజర్ శ్రీనివాస్ స్వామి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి : జిల్లాలోని మండల విద్యా వనరుల కేంద్రాలతో పాటు జిల్లా ప్రాజెక్టు కింద డేటా ఎంట్రీ ఆపరేటర్లు వారు ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు మార్చుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలని డీఈఓ కార్యాలయ ఏడీ ప్రశాంత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం సెల్ నంబర్ 9010772080ను సంప్రదించాలని కోరారు.